




# ఈనాడు

THE LARGEST CIRCULATED DAILY IN ANDHRA PRADESH

టి 37 . సంచిక 331    రూ. 3-00 పేజీలు 18+20    www.eenadu.net

..., Vijayawada, Tirupati, Anantapur, Karimnagar, Rajahmundry, Suryapet, Guntur, Nellore, Srikakulam, Kurnool, Tadepalligudem, Warangal, Kadapa, Nizamabad, Khammam, Ongole, Mahaboobnagar, Chennai, Bangalore, Mumbai, Delhi







# తెలంగాణకు 'జై'పాల్!

- హైదరాబాద్ రాజధానిగా ఏర్పాటు చేయండి
- రెండు ప్రాంతాల మధ్య పూడ్చలేని అంతరం
- ఇంకా జాప్యం వద్దు
- నాన్చితే రెండు ప్రాంతాలకూ నష్టమే
- ప్రధానికి స్పష్టం చేసిన జైపాల్‌రెడ్డి

> ' వీలైనంత త్వరగా పరిష్కారం కనుగొనాలని, ఇంకేమాత్రం ఆలస్యం వాంఛనీయం కాదని ప్రధానికి సూచించా. అయితే దీనిపై ప్రధాని ఒక్కరే నిర్ణయం తీసుకోలేరు. పార్టీ నాయకత్వం తుది నిర్ణయం తీసుకుంటుంది. అధిష్ఠానం మనస్సులో ఏముందో నాకు తెలియదు '



న్యూఢిల్లీ - న్యూస్‌టుడే

తెలంగాణ నేతల నుంచి ఒత్తిడి పెరుగుతున్న నేపథ్యంలో కేంద్ర పెట్రోలియం శాఖామంత్రి ఎస్.జైపాల్‌రెడ్డి శుక్రవారం ప్రధాని మన్మోహన్‌సింగ్‌ను కలిసి తెలంగాణ అంశంపై చర్చించారు. దాదాపు 40 నిమిషాలు జరిగిన ఈ భేటీలో ప్రస్తుత సంక్షోభంపై జైపాల్ వివరించడంతో పాటు సమస్య పరిష్కారానికి ఏం చేయాలో సూచించినట్లు సమాచారం. విశ్వసనీయ సమాచారం మేరకు.. హైదరాబాద్ రాజధానిగా ప్రత్యేక తెలంగాణ రాష్ట్రమొక్కటే పరిష్కారమని, మరే ఇతర పరిష్కారంఇక్కడి ప్రజలకు ఆమోదయోగ్యం కాదని స్పష్టం చేసినట్లు తెలిసింది. ప్యాకేజీల వంటి ప్రత్యామ్నాయాలు ప్రజలను ఏ మాత్రం సంతృప్తిపర్చలేవని చెప్పినట్లు సమాచారం. తెలంగాణ, సీమాంధ్ర ప్రజల మధ్య అంతరం బాగా పెరిగిపోయిందని, ఈ అంతరాన్ని పూడ్చడం సాధ్యంకాదని చెప్పినట్లు సమాచారం. తెలంగాణకు అనుకూలంగా ఈ ప్రాంతంలో 100 శాతం సెంటిమెంట్ ఉందని, సంపూర్ణ ఏకాభిప్రాయం ఉందని చెప్పినట్లు తెలిసింది. సమస్యకు పరిష్కారం చూడకుండా వాయిదా వేయడానికి ఎలాంటి ప్రయత్నం చేసినా రెండు ప్రాంతాలకు అన్యాయం చేసినట్లే అవుతుందని ప్రధానికి జైపాల్ స్పష్టం చేసినట్లు సమాచారం. ప్రత్యేక తెలంగాణ ఒక్కటే పరిష్కారమని, అదికాకుండా మరే ఇతర ప్రత్యామ్నాయం పరిస్థితిని చక్కబర్చలేదని చెప్పినట్లు తెలిసింది. రాజీనామా చేసిన ఎమ్మెల్యేలను, ఎంపీలను చల్లబర్చడం పరిష్కారం కాదని, తెలంగాణ ప్రజలను చల్లబర్చడం ముఖ్యమని

(మిగతా 2లో)



## ఉమ్మడి వేదిక లేనట్లే!

- అధిష్ఠానంతో ఘర్షణ పెరుగుతుందన్న కాంగ్రెస్ నేతలు
- బస్సుయాత్రతో తీరికలేని తెదేపా
- ప్రత్యామ్నాయ కార్యక్రమాలపై ఐకాస దృష్టి

-10లో

- రైల్‌రోకో, వంటావార్పు కూడా..!
- నేడు ప్రకటించే అవకాశం